పేదోళ్లకు ఉచిత న్యాయ సేవ అందించడమే లక్ష్యం

జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రఘురాం

నవ తెలంగాణ - సిద్దిపేట

పేదోళ్లకు ఉచిత న్యాయ సేవ అందించడమే న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ రఘురాం, రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హైదరాబాదు-డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు అథారిటీ, సిద్దిపేట ఆధ్వర్యంలో శనివారం నల్సా మాడ్యూల్ క్యాంపు-(పేదరిక నిర్మూలన పథకం సమర్థవంతంగా అమలు చేయడం)- 2015 కార్యక్రమాన్ని సిద్దిపేట విపంచి ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్.టి.రఘురామ్, ఒకటవ అదనపు జిల్లా జడ్జి ఏం. భవాని, జిల్లా అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హాజరయ్యారు.



సిద్దిపేటలోని 20 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు, టి.రాజు, షేక్ గౌసోద్దీన్ ఇద్దరికీ లేబర్ కార్డులు, వ్యవసాయ లబ్ధిదారులకు సీడ్స్, మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్.రఘురాం మాట్లాడుతూ వివిధ వర్గాల లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆర్థిక స్థోమత లేని పేదవారికి ఉచిత న్యాయం అందించేందుకు న్యాయ సేవాధికారత సంస్థ పని చేస్తుందన్నారు. అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ చట్టం గురించి అవగాహన కల్పించి వారికి తక్కువ సమయంలో గుర్తింపు కార్డులు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జడ్జి స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, జూనియర్ సివిల్ జడ్జిలు సౌమ్య, వల్లాల శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దేవునూరి రవీందర్, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 9 జులై 2023

పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి











- సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ. తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులను పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలో సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలలో వెయ్యి మందికిపైగా గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మరణించిన గ్రామ పంచాయతీ సిబ్బందికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. సంవత్సరానికి మూడు జాతుల యూనిఫాం, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జులై ఐదో తేదీలోగా సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులతో సమ్మె చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి ఆసిఫ్, స్వామి, భాస్కర్, దేవమ్మ, బాలమణి, శోభ, మైసమ్మ, యాదగిరి, భిక్షపతి, సురేష్, లక్ష్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : గ్రామ పంచాయతీ కార్మికులందరిని ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని బీఎస్పీ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణం వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన 3వ రోజు నిరవధిక సమ్మె శిభిరాన్ని శనివారం బీఎస్పీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడారు.గ్రామాల పరిశుభ్రతతో పంచాయతీ కార్మికుల పాత్ర కీలకమైందని..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేసిన పల్లే ప్రగతి,ఇంటింటా చెత్త సేకరణ,గ్రామాల పారిశుధ్యంలో పంచాయతీ కార్మికులు చేసిన ఎనలేని కృషిని బీఆర్ఎస్ ప్రభుత్వం మర్చిపోయిందని ఎద్దేవా చేశారు.అమలు చేయలేని హామీలిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల ప్రజలను మభ్యపేడుతూ వంచిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి వేంటనే క్రమబద్ధీకరణ చేయాలని బీఎస్పీ పక్షాన డిమాండ్ చేశారు.బీఎస్పీ నాయకులు తిరుపతి,శ్రీనివాస్,పర్శయ్య,సురేశ్, కార్మికులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్: కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలంటూ సఫాయి కార్మికులు చేస్తున్న సమ్మె శనివారం నాటికి మూడో రోజుకు చేరింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సఫాయి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సఫారీ కార్మికుల మండల అధ్యక్షుడు రాజలింగు నాగరాజు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారయ్యే వరకు సమ్మె కొనసాగుతోందని తెలిపారు. బ్యాగరి కిషన్, బ్యాగారి లచ్చయ్య, అలువాల రమా, దుర్గి పోచమ్మ, రవి, బోటుక రాములు మాందాపూర్ నాగయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు: గ్రామ పంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జేఏసీ జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ చేశారు. శనివారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా గతం 9 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వస్తుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరింపులకు గురి చేస్తుందని ఆరోపించారు.చేత నైతే సమస్యలు పరిష్కరించాలని ఇలాంటి కుట్ర పూరిత వైఖరిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. ఉత్తమ అవార్డులను సాధించి పెడుతుంటే వారి శ్రమను గుర్తించకుండా వదిలేసిందని ఆరోపించారు.జీవో నెంబర్ 51 రద్దుపరిచి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని పేర్కొన్నారు.పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగాల భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని, కార్మికులు చనిపోతే 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.జీపీ కార్మికుల న్యాయమైనా డిమాండ్ల పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి మల్లయ్య, ఇప్పల శేఖర్,చిట్యాల కనకయ్య, పిల్లి రవి, మిర్రం బాలయ్య, కనుకవ్వ, మల్లవ్వ, యాదవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్: గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, బిల్ కలెక్టర్, కారోబార్‌లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల మండల యూనియన్ అధ్యక్షులు భరత్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో భాగంగా మూడవరోజు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలి అన్నారు. జీవో నెంబర్ 51 వెంటనే సవరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారాలు, పండగ సెలవులు, జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రసాద్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నరసయ్య, ఎల్లం, లక్ష్మి, రాజు, బాలరాజు, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ-తొగుట: గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. శనివారం సమస్యలు పరిస్కారం కోరుతూ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ వద్ద 3వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులందరిని పరిమినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ప్రభుత్వం వెంటనే బడ్జెట్ కెటాయించి పీఆర్సీ ప్రకారం రూ. 19 వేలు,జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 వేతనాలు చెల్లించా లని డిమాండ్ చేశారు.గ్రామ పంచాయతీలో పని చేసే ప్రతి కార్మికునికి ఈయెస్ఐ, పీఎఫ్,ప్రమాద బీమా,గ్రాట్యుటీ గుర్తింపు కార్డులు అందించాలన్నా రు.కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలన్నారు.8 గంటల పని దినాలను అమలు చేయాలన్నారు.తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు శంకర్,నారాయణ, నాగరాజు,కిషన్, చంద్రయ్య, రాజయ్య, రాములు,లక్ష్మి,భూమయ్య తదితరులు ఉన్నారు.

దేశంలో అత్యధిక పట్టాలు ఇచ్చిన తెలంగాణ

- నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు
- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు

నవ తెలంగాణ నర్సాపూర్

దేశంలో అత్యధిక పోడు భూముల పట్టాలు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం నర్సాపూర్‌లోని సాయి కృష్ణ కల్యాణ మండపంలో లబ్దిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల పోడు భూముల పట్టాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నది. ప్రధానమంత్రి మోడీయేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు సక్రమంగా ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. తెలంగాణ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టి ప్రజల మన్ననలు పొందాలని చూస్తోందన్నారు. తెలంగాణలో ఎన్నో ప్రాజెక్టులను రద్దు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని మండిపడ్డారు. తెలంగాణలో అభివృద్ధి జరగకుంటే ఉత్తరప్రదేశ్ లాంటి తదితర రాష్ట్రాల నుండి కూలీలు ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చూసి ఢిల్లీ నుండి అనేకంగా అవార్డులు వస్తున్నాయన్నారు. ఈడీ, సీబీఐని అడ్డుపెట్టుకొని తమను ఇబ్బందులు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందన్నారు. ఎన్ని



ఇబ్బందులు పెట్టినా అంతిమంగా ధర్మమే గెలుస్తుందన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మళ్లీ ఆశీర్వదించి మరో మారు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చే విధంగా చూడాలని కోరారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధి కోసం టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 610 మందికి పోడు భూముల పట్టాలను అందించామని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ పోడు భూముల పట్టాలు పొందిన వారు రైతుబంధు, రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ ,, అడిషనల్ కలెక్టర్ రమేష్, ఆర్డీవో శ్రీనివాసులు, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకటరెడ్డి, శివంపేట జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్త, ఎంపీపీ హరికృష్ణ, ఆయా మండలాల



ఎంపిటిసి, జడ్పిటిసిలు, నాయకులు భోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల్ల భిక్షపతి, నాగేష్, కృపాచారి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ నర్సాపూర్

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. శనివారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ శివంపేట మండలాల్లో పని చేస్తున్న విలేకరులకు ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, పద్మాదేవేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా అదనం కలెక్టర్ రమేష్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భోగ శేఖర్, నాయకులు బిక్షపతి, హబీబ్ ఖాన్, నాగేష్, కృపాచారి, ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం, స్వయం సమృద్ధిని దెబ్బతీస్తున్న మోడీ

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఢిల్లీలో ఈ నెల 1న అఖిల భారత సహకార మహాసభలో ప్రధాని మోడీ వ్యవసాయంపై చేసిన ప్రసంగం వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నదని, వ్యవసాయం, స్వయం సమృద్ధిని ప్రధాని మోడీ దెబ్బతీస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ 2023-24 బడ్జెట్ పరిశీలిస్తే వ్యవసాయరంగానికి, వ్యవసాయ పరిశోధనలకు, పశుసంవర్ధక శాఖకు కలిపి రూ.1,29,723 కోట్లు 2.88 శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. అమెరికా, చైనా దేశాలు తమ బడ్జెట్లో 7 శాతం వ్యవసాయ రంగానికి కేటాయించి ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచుతున్నాయని అన్నారు. పీఎం ప్రణామ్ పథకం పేరుతో సేంద్రియ వ్యవసాయం వైపు ప్రచారం చేస్తూ ఎరువుల సబ్సిడీకి రూ. 49,402 కోట్లకు కోత పెడుతున్నారని అన్నారు. ఇప్పటికే ఎరువుల వినియోగం శాస్త్రీయంగా పెంచకపోవడం వల్ల ఉత్పాదకత తగ్గుతున్నదని అన్నారు. హెక్టారుకు చైనాలో 80



టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి కాగా, అమెరికాలో 60 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయని, కానీ భారతదేశంలో 25 టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. వాస్తవానికి పత్తి, పాలు, మాంసం, మిరప, పసుపు, కోడి గుడ్ల ఉత్పత్తులలో ప్రపంచంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నపటికీ దిగుమతులు చేసుకుంటున్నామని అన్నారు. సహకార సంఘాలను తగ్గించి 90 వేలకు కుదించారని అన్నారు. కార్పొరేట్ సంస్థలు పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రాకుండా చేసి, రైతులు ఆత్మహత్యలకు పాల్పడేటట్టు విధానాలు రూపొందిస్తున్నాయని అన్నారు. మోడీకి బుద్ధి చెప్పడానికి రైతాంగం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నక్కల యాదవ రెడ్డి, అముదాల మల్లారెడ్డి, సహాయ కార్యదర్శులు మాడోజు కనక చారి, బద్దిపడగ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి. జయరాజు

నవతెలంగాణ-కంది

మండలంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కంది మండల కేంద్రంలో శనివారం సీపీఐ(ఎం) బందం పర్యటించి ది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. మండలంలో గల అర్హులకు ఇండ్ల స్థలాలను ఇవ్వాలని, మండలంలో నిర్మిం చిన కంది, ఆరుట్ల గ్రామాల్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలో భాగంగా ఇంటి స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు వెంటనే మంజూరు చేయాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అనర్హులకు ఇచ్చారని, మిగిలి ఉన్న ఇండ్లను అర్హులకే ఇవ్వాల న్నారు.



15 ఏండ్లుగా మండలంలో అద్దె ఇంట్లో ఉంటూ.. కిరాయిలు కట్టలేని పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతును ్నారన్నారు. వారందరినీ గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందజేయాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. నర్సిములు సంతోష, సుజాత, నర్సిములు, ఆనంద్, పాషా, జావిద్ పాల్గొన్నారు.

జోగిపేట పీజీ కళాశాలను ఎత్తేయొద్దు

నవతెలంగాణ-జోగిపేట: జోగిపేటలోని పీజీ కళాశాలను ఎత్తివేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, గతంలో పీజీ కళాశాలలో 5 కోర్సులు ఉండేవని, ప్రస్తుతం 2 కోర్సులు కొనసాగుతున్నాయని.. ఎత్తివేసిన మూడు కోర్సులు మళ్లీ తిరిగి ప్రారంభించాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ అన్నారు. శనివారం జోగిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోగిపేట పీజీ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో పీజీ కళాశాల ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారనీ ప్రభుత్వం ఉపసంహరిం చుకోవాలన్నారు. కళాశాలను సక్రమంగా నిర్వర్తించాల్సిన ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు తాగడానికి మంచినీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కాలేజీలో కనీసం ప్రాక్టికల్స్ జరగకుండా విద్యార్థులు ఎగ్జామ్ రాసి ఫెయిల్ అవ్వడం జరుగుతుందని, వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వచ్చిన టీం సభ్యులు విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. అర్హత లేని వ్యక్తిని ప్రిన్సిపాల్ లైబ్రరీలో పెట్టి.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల దగ్గర అటెండెన్స్ ఫీజు పేరుతోనే రూ.1000 వసూలు చేస్తున్నారని, అడిగిన డబ్బులు ఇవ్వకపోతే హాల్ టికెట్లు ఇవ్వద్దని ప్రిన్సిపల్ చెబుతున్నారని ఇది సరికాదన్నారు. పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల



విద్యార్థులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రేణు కుమార్, ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు శ్రీనివాస్, వంశీ, మైపాల్, కష్ణ, కిరణ్ తదితరు లు పాల్గొన్నారు.

భూపాల్ రెడ్డికి ప్రముఖుల అభినందనలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రాష్ట్ర ఫైనాన్స్ చైర్మెన్‌గా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. శాలువాలు, బొకేలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య తెల్లాపూర్ మున్సిపాల్టీ చైర్మెన్ లలితా సోమిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ బుచ్చిరెడ్డి, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు భూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించిన వారిలో ఉన్నారు. భూపాల్ రెడ్డి మరిన్ని పదవులు అలంకరించి రామచంద్రాపురం ప్రాంతానికి వన్నె తేవాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగేష్, చంద్రశేఖర్ గుప్తా, జగన్నాథరెడ్డి, కుమార్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, వాసుదేవ్, శ్రీనివాసరెడ్డి, తిరుమల గౌడ్, రమేష్, మధు, బుచ్చిరెడ్డి, సహదేవ్ గౌడ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన మఠం భిక్షపతి

నవతెలంగాణ జోగిపేట



తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల అందోల్ నియోజకవర్గం చెందిన మఠం భిక్షపతిని నియమించిన విషయం పాఠకులకు విదితమే. శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుతో కలిసి ప్రగతిభవన్లో సీఎం కేసీఆర్‌ను మఠం భిక్షపతి కలిశారు. తనకు అవకాశం కల్పించినందుకు సిఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

టీ9 టికెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



తెలంగాణ ఆర్టీసీ అందుబాటులోకి తీసుకు వచ్చిన టీ9 టికెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు కోరారు. గ్రామీణ, పట్టణ ప్రయాణికుల ఆర్థికభారం తగ్గించేందుకు 'టి-9 టికెట్' సమయాల్లో మార్పులు చేసిందన్నారు.పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందని తెలిపారు. గతంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేదన్నారు .ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్‌ను సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకుందన్నారు. తిరుగు ప్రయాణంలో ఎక్స్ప్రెస్ బస్ లో కూడా రూ.20/- కాంబి టికెట్ చెల్లించి కూడా ప్రయాణించే సదుపాయం కల్పించారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవలని కోరారు.

దళితులపై వివక్షత పాటించినవారిని వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు క్షవరం షాప్‌లో క్షవరం చేయకుండా సామాజిక వివక్షతను ప్రోత్సహించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కే వి పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ గ్రామంలో సామాజిక వివక్షకు గురవుతున్న దళితులు కుటుంబాలను కేవీపీఎస్ రాష్ట్ర బృందం సందర్శించారు. ఈ సందర్భంగా కే వి పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్ మాట్లాడుతూ తిమ్మాపూర్‌లో దళితుల పట్ల అమానవీయంగా సామాజిక వివక్ష కొనసాగుతుందని అన్నారు. క్షవరం షాప్‌లో దళితులకు క్షవరం చేయకుండా గ్రామాల్లో ఆధిపత్య కులాలు తీర్మానాలు చేసి దళితులను అవమానిస్తున్నారని అన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో దళితులు చెరువు పండుగలో గ్రామ ప్రజలతో కలిసి తినకూడదని అనడం హేయమైన చర్య అన్నారు. దళితుల పట్ల ఇంత వివక్షత పాటిస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేయకపోవడం సరైంది కాదని అన్నారు. తక్షణమే నిందితులను అరెస్టు చేసి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెలి బాలకిషన్.జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్. ఉపాధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి, గ్రామస్తులు రాజు నర్సింలు,రామంజులు, శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

13న విద్యాసంస్థల బంద్

నవతెలంగాణ-చేర్యాల




విద్యారంగ సమస్యను పరిష్కరించాలని, కజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 13న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి కోరారు. విద్యాసంస్థలను బంద్ చేయాలని శనివారం మండల కేంద్రంలోని ప్రైవేటు స్కూల్స్ అధ్యక్షుడు మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల మండల లో ఉన్న ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలు బంద్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రాకేష్ రెడ్డి, ఒగ్గు లింగం, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట రింగు రోడ్‌కు బీటలు

నవతెలంగాణ-తొగుట





నూతనంగా నిర్మాణం చేసిన సిద్దిపేట రింగు రోడ్ కు బీటలు ఏర్పడ్డాయి.సిద్దిపేట రింగు రోడ్ మండ లంలోని పెద్ద మసాన్ పల్లి, తుక్కాపూర్, గణపూర్, బుస్సాపూర్ వరకు నిర్మాణం చేశారు. కొద్దిరోజుల క్రితం వర్షం కురువడం తుక్కాపూర్ గోదాం నుండి గణపూర్ వెళ్తున్న రోడ్ బీటలు ఏర్పడ్డాయి. కొత్త రోడ్ కు బీటలు ఏర్పాటు కావడంతో నిర్మాణం లోపంతో రోడ్ బీటలు వస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.



పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఆపదలో ఆదుకుంటూ పేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు అన్నారు. హద్నూర్ గ్రామానికి చెందిన కిందికేరి చంద్రమ్మకు ఆసు పత్రి చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల ఎల్వోసి మంజూ రైంది. క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు సంబంధిత ఎల్వోసీని ఎమ్మెల్యే శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోహద్నూర్ సర్పంచ్ వీరమని రాజ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు ఉప్ప సర్పంచ్ షబ్బీర్ ఖాన్, వార్డ్ మెంబర్ సంగారెడ్డి, సునీల్, తదితరులున్నారు.

తండ్రి బాటలో నడవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఎన్నికైన మహమ్మద్ తన్వీర్ తన తండ్రి, మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదుద్దీన్ బాటలో నడుస్తూ ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం తన్వీర్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామిక రంగంలో దినదినాభివృద్ధి చెందుతుందని.. కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మెన్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ గుప్తా ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మహిఉద్దీన్, నాయకులు సంజీవరెడ్డి, బాబి తదితరులు పాల్గొన్నారు.

భూపాల్‌రెడ్డిని సన్మానించిన కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డిని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం భూపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లి.. ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, సీనియర్ నాయకులు మధుసుదన్ రెడ్డి, అంజయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాను అడ్డుకున్న అధికారులు



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వెలిమెల గ్రామ పరిధిలో గల 434 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలంలో కొంద రు అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న కొందరు... అధికారులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశా నుసారం స్థానిక తహసీల్దార్ జయరాం, ఆర్ఐ శ్రీకాంత్ నిర్మాణం చేపడుతున్న ప్రదేశానికి చేరుకొని వాటిని నేల మట్టం చేశారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా స హించేది లేదని.. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తన్వీర్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-న్యాల్‌కల్

తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియ మితులైన మహమ్మద్ తన్వీర్‌ను స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హద్నూర్ సొసైటీ డైరెక్టర్ మాతంశెట్టి ప్రవీణ్ కుమార్, అక్షయ్ దేశ్పాండే, వీరన్న పటేల్, తదితరులున్నారు.

కష్టపడే వారికి బీఆర్ఎస్‌లో గుర్తింపు



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్నేహితుడికి రాష్ట్రస్థాయి ఉన్నత పదవి రావడం ఎంతో ఆనందంగా ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మఠం బిక్షపతి శనివారం మండలంలోని చిట్కుల్ గ్రామంలో నీలం మధు ముదిరాజ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తన స్నేహితుడు ఉన్నత స్థాయికి ఎదగడం సంతోషపడుతూ ఆప్యాయంగా ఆలింగణం చేసుకున్నారు. అనంతరం మఠం బిక్షపతిని ఘనంగా సత్కరించారు. కష్టపడితే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారనేదానికి మఠం బిక్షపతే ఒక నిదర్శనమన్నారు. కష్టపడిన వారిని బీఆర్ఎస్ పార్టీ గుర్తిస్తుందన్నారు.

ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-వట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మఠం బిక్షపతిని ఆందోల్ నియోజ కవర్గం గొల్ల కుర్మా సంఘం అధ్యక్షుడు గొల్ల మల్లేశం శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిక్షపతి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో రాష్ట్ర జాగృతి నాయకుడిగా బాధ్యతలు అప్పగించరన్నారు. పార్టీకి ఎన్నో సేవలు చేసి కార్యకర్తలకు అందుబాటులో ఉండడంతో ఆయన సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్.. ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమించడం సంతోషదాయకమన్నారు.

పుట్టి భాస్కర్‌కు ఎక్సలెన్స్ అవార్డు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్‌కు ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్(ఉత్తమ) అవార్డ్‌ల కార్యక్రమంలో బహుజన నాయకుడిగా గుర్తింపు పొందిన భాస్కర్‌కు.. సేవా కార్యక్రమాల విభాగంలో ఉత్తమ అవార్డు లభించింది. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవ రెడ్డి, సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నయీమ్, జబర్దస్త్ ఫ్రేమ్, వన్స్ మోర్ వాసు, చేతుల మీదుగా ఈ ఎక్సలెన్స్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని భాస్కర్ తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. అవార్డుకు ఎంపిక చేసిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలను చేయడానికి ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరితో పాటు కుటుంబ సభ్యులకు ఈ అవార్డు అంకితం చేస్తున్నానన్నారు.


సంక్షేమ హాస్టళ్లకు బడ్జెట్ పెంచాలి



నవతెలంగాణ-సదాశివపేట

సంక్షేమ హాస్టళ్లకు బడ్జెట్‌ను పెంచాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ డిమాండ్ చేశారు. కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేట ఎస్సీ బాలుర సంక్షేమ హాస్టల్‌లో శనివారం సర్వే చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. 2015లో మెనూ కోసం కేటాయించిన బడ్జెట్‌లో రూ.33 మాత్రమే ఒక విద్యార్థికి కేటాయించడంతో.. ఇప్పటి వరకూ కొనసాగుతున్నదన్నారు. కాబట్టి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బడ్జెట్‌ను పెంచాలన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచాలని.. ట్రాంక్ బాక్స్, ప్లేట్స్, నోట్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.


వర్షాలు కురవాలని గంధం ఊరేగింపు



నవతెలంగాణ-మునిపల్లి

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మండలంలోని మల్లికార్జున్‌పల్లి గ్రామ ముస్లిం, మైనార్టీ నాయకులు గ్రామంలో మైబుసుబాన్‌కు గంధం సమర్పించారు. గ్రామ పురవీధుల గుండా ఆటపాటలతో డప్పు చప్పుళ్ల మధ్య శుక్రవారం అర్ధరాత్రి వరకు గంధాన్ని దర్గా వరకు తీసుకెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంధం ఊరేగింపులో గుర్రం చేసిన నృత్యం అందరిని ఆక ట్టుకుంది. సరైన సమయంలో వానలు కురిసి రైతులంతా సుభిక్షంగా ఉండాలని ముస్లిం సోదరులు దర్గాలో ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీ పెద్దలు అబ్దుల్, ఇస్మా యిల్, రఫియొద్దీన్, సలావుద్దీన్, సత్తార్, లతీఫ్, ఎండి పాష, షరీఫ్, పాష, నవా బు, ఖాజు, జహీర్, పాష, అమాద్, బాబు, గౌస్, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రైతులు ఖరీఫ్‌లో సాగు చేసే పంట వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య సూచించారు. కాగా మండలంలోని ముంగి, రేజింతల్, హద్నూర్ మామిడ్గి క్లస్టర్లలో గల గ్రామాల్లో పంట పొలా లకెళ్లి.. పత్తి, సోయా, కందులు, చెరుకు పంటల వివరాలు నమోదు చేస్తున్నట్టు ఏఈఓలు షరీఫ్, సనిత్ రెడ్డి, సాయిలు, అంజద్ తెలిపారు. రైతులు సహకరించి.. ఏఈఓ వద్దకు వెళ్లి వివరాలను నమోదు చేసుకోవాలని వారు కోరారు.

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా సిద్ది వినాయక ఆలయం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.1.40కోట్ల నిధులతో అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-పటాన్‌చెరు

రుద్రారం శ్రీ సిద్ది గణపతి దేవాలయాన్ని రాష్ట్రంలోనే ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఒక కోటి 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అన్నదాన సత్రం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శనివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంతో ప్రాశస్త్యం పొందిన సిద్ధి గణపతి దేవాలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఇప్పటికే రూ.50 లక్షల సొంత నిధులను అయ్యప్ప, శివ, ఆంజనేయ స్వామి భక్తుల కోసం ధ్యాన మందిర నిర్మాణ పనులకు కేటాయించామన్నారు. రాజ గోపురాల నిర్మాణాలకు కోటి యాభై లక్షల రూపాయల సొంత నిధులను అందించామన్నారు. ఆలయాన్ని దర్శించే భక్తుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, ఇందుకు అనుగుణంగా ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ చేయడంతో పాటు, నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పాండు, సీఐ లాలు నాయక్, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ నరసింహారెడ్డి, ఈవో మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి ఆశయ సాధనకు సహకరించాలి



నవతెలంగాణ-సదాశివపేట

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నెరవేర్చుటం కోసం సదాశివపేట మండలానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కీర్తిశేషులు కోవూరి మొగులయ్య గౌడ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా సదాశివపేట తహసీల్దార్, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రభుత్వ యంత్రాగం సహకరించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. స్వాతంత్ర సమరయోధుడి పది ఎకరాల భూ సమస్యను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది కోవూరి సత్యనారాయణగౌడ్ కృష్ణయ్య దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని విద్యానగర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం భవన్‌లో 'స్వాతంత్ర్య సమరయోధుడి ఆశయాలు నెరవేర్చుటం' కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడి విలువలపట్ల అవగాహన లేకుండా మూర్ఖత్వంతో మేదిలే ప్రభుత్వ అధికారులను ఈ సమాజం ఎన్నటికీ క్షమించదన్నారు. ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆశయాలకు అనుగుణంగా స్థానిక యంత్రాంగం పనిచేసి.. సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఉదయ్ కుమార్ నేత, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు జీర్లప ల్లి అంజి, విద్యార్థి సంఘం నాయకులు పగిళ్ల సతీష్, రామకృష్ణ, అధిక సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మూడో రోజుకు పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-సదాశివపేట

సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ కార్మికులు చేనపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారి సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు సందర్శించి.. వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత మూడు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నిర్వహిస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న దన్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి.. సమ్మె విరమింపచేసేటట్టు ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్, నాయకులు శ్రీని వాస్, నాగరాజు, నర్సింలు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు దశరథ్, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు బుచ్చయ్య, శేఖర్, రామచందర్, నగేష్, మాణిక్యం, ముస్తఫా, రాజయ్య, భాస్కర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో సీసీరోడ్డు పనులు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో రూ.1.50 కోట్లతో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను శనివారం మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, స్థానిక కౌన్సిలర్ ఉల్వల మాధవి వెంకటేశంతో కలిసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వార్డులోనీ ఫైర్ స్టేషన్, బృందావన్ కాలనీ, మల్లన్న కాలనీ, పోసానిపేట కు వెళ్లే రోడ్డు వరకు సీసీరోడ్డు పనులు చేపట్టామన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం పట్ల 3వ వార్డు కౌన్సిలర్ ఉలవల మాధవి వెంకటేశంలు కృతజ్ఞతలు తెలిపారు. చాలా ఏండ్లుగా రోడ్డు శిథిలావస్థకు చేరిందని, సీసీ రోడ్డు వేయడంతో కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నార న్నారు. పనులను నాణ్యతగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణలో ఈ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఆయన వెంట వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ పి. గోపాల్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో శనివారం విద్యార్థి నాయకుల ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె.అంథోనిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సరియైన నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటుహక్కు ఒక మహత్తరమైన ఆయుధమని, దానిని సద్వినియోగపరుచుకొని ఒక ఉత్తమ నాయకత్వ లక్షణాలు గల నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల అవగాహన కల్పించడం, విద్యార్థులకు ప్రజాస్వా మ్యం, రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇతర విద్యార్థి అభ్యర్థులు, ఉపాధ్యాయులు ప్రజాస్వామ్య పద్ధతిన ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొ న్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు





నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ పట్టణంలోని కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కృష్ణారెడ్డి నివాసంలో జిల్లా నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ 75వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి..కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంకర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మెన్ శోభ అశోక్ రెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, రాజు సెట్, ఒగ్గు రమేష్, శ్రీధర్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

కంది : మండలంలోని ఆరుట్ల గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పాలభిషేకం చేసి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ సంగారెడ్డి అసెంబ్లీ కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, సాయినాథ్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్యాణి బాబు గౌడ్, ఆనంద్ గౌడ్, సతీష్,రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరం



నవతెలంగాణ-జహీరాబాద్

'ప్లాస్టిక్ వినియోగం.. ప్రమాదకరం' అని ఆర్డీఓ వెంకటరెడ్డి అన్నారు. పర్యావరణానికీ, ప్రజారోగ్యానికి తీవ్ర-నష్టం చేస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు క్లాత్ బ్యాగుల వాడకాన్ని ప్రజలందరూ ఉద్యమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ బ్యాగ్ రహిత వారోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్లాత్ బ్యాగుల తయారీ పోటీల ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం వలన ప్రకృతి, భూమి, నీరు కలుషితం అవుతున్నాయని.. ఫలితంగా ప్రజలందరూ ఆస్తమా, కాన్సర్ వంటి అనారో గ్యాలకు గురవుతున్నారన్నారు. క్లాత్ బ్యాగుల తయారీ చేపట్టడమే గాక, ప్లాస్టిక్ వ్యతిరేక చైతన్యాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు పలు కార్యక్రమాల ద్వారా కృషి చేస్తున్న శ్రామిక్ విజ్ఞాన కేంద్రాన్ని అభినందించారు. క్లాత్ బ్యాగు తయారీలో 17 స్కూల్స్ నుంచి విజేతలుగా ఎన్నికైన 34మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్, మెమోంటోలు అందజేశారు. అనంతరం శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆర్డీఓను శాలువా, మెమోంటోతో సత్కరించి కుట్టు శిక్షణా కేంద్రం తయారు చేసిన క్లాత్ బ్యాగులను బహుక రించారు. ఈ సభలో పాల్గొన్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్లు ప్లాస్టిక్ మహమ్మారికి వ్యతిరేకంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. క్లాత్ బ్యాగు తయారీ పోటీలలో పాల్గొన్న మొత్తం 546 మంది విద్యార్థులకు శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఆయా స్కూల్స్ ప్రతినిధులకు అందజేశారు. విజేతలుగా నిల్చిన విద్యా ర్థులు తయారుచేసిన క్లాత్ బ్యాగులు మరియు కుట్టు శిక్షణా కేంద్రం మహిళలు తయారుచేసిన క్లాత్ బ్యాగులన్నింటిని ఈ సభలోనే ఎగ్జిబిషన్‌గా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యురాలు, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ట్రస్టీ డా.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు. కుట్టుశిక్షణా కేంద్రం ఇన్‌చార్జి శ్వేత అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, కార్యదర్శి డా.కె.శివబాబు, ట్రెజరర్ యస్. మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటి సభ్యులు పూలమ్మ, అశోక్ సిరిసి, రామచంద్రయ్య టీచర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హజ్రత్ గరీబ్ షావలి దర్గా అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల హజ్రత్ గరీబ్ షావలి దర్గా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో శనివారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దర్గా విస్తృత స్థాయి అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అంది స్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సముచితమైన ప్రాధాన్యత ఇస్తున్నార న్నారు. ఈ సందర్భంగా ఉరుసు ఉత్సవ కమిటీ ప్రతినిధు లు, దర్గా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

కార్యకర్తలకు పరామర్శ..

ఇటీవల అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిటుకుల వెంకటేష్ ముదిరాజ్, శాంతం సత్యనారాయణల గృహాలకు వెళ్లి ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి వెన్నుముకలా నిలిచే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ నీలం సంజీవ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత



నవతెలంగాణ-సదాశివపేట

ఆరూరి గ్రామానికి చెందిన శాంతాల్ల సంగమేశ్వర్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.2.50 లక్షల ఎల్వోసీ మంజూరైంది. కాగా సంబంధిత ఎల్వోసీని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్యతో కలిసి బీఆర్ఎస్ యువ నాయకులు చింతా సాయినాథ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలకు వైద్య ఖర్చులు భారం కావొద్దని సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్వోసీని సీఎం తీసుకువచ్చి.. పేదలను ఆదుకుంటున్నారన్నారు. కాగా బాధిత కుటుంబం తరపున ఆరురి ఎంపీటీసీ అల్లం లలిత మంత్రి హరీశ్‌రావు, చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్ గౌడ్, పార్టీ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచులు కోడూరు రాములు, నరేష్ గౌడ్, మాజీ మండల కోఆప్షన్ సభ్యు లు సలావుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి, సుధాకర్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బీఎస్పీలోకి..



నతెలంగాణ-కంగ్టి

బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోర్గి భీమన్న ఆధ్వర్యంలో మండలంలోని సాధుతాండాలో సుమారు యాభై మంది యువకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నుంచి బీఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా భీమన్న మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ముఖ్యమంత్రి అయితే యువతకు ఉద్యోగాలు వస్తాయని.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయన చేస్తున్న కార్యక్ర మాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఖేడ్ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. యువతకు ఉద్యో గాలు వస్తాయని.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంద న్నారు. ఇంకా కొన్ని రోజుల్లో భారీ చేరికలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మనూర్ మండలాధ్యక్షులు అనుముల తుకారాం, పార్టీలో చేరిన వారిలో జిమ్ మాస్టర్ గణేశ్ రాథోడ్, ఉమాసింగ్ మాహారాజ్, రవి మారాజ్, పండరి నాయక్, రవినాయక్, బన్ని, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ కిందపడి మత్స్యకారుడు మృతి



నవతెలంగాణ-హత్నూర

చేపల వేట కోసం వెళ్తూ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కిందపడి మత్స్య కారుడు మృతిచెందిన ఘటన హ త్నూర శివారులో శనివారం జరిగింది. మృతుని కుటుం బీకులు, హత్నూర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హత్నూర గ్రామానికి చెందిన గుడాల భాను చందర్(37) శనివారం గ్రామ శివా రులోని నడిమి చెరువు సమీ పంలోగల తన పొలానికి వెళ్లి.. అనం తరం నడిమి చెరువులో చేపలు పట్టుకొస్తానని కుటుంబీకులకు చెప్పి తన ట్రాక్టర్ పై వెళ్ళాడు. ఈక్రమంలో నడిమిచేరువు సమీపంలోకి వెళ్ళగానే ట్రాక్టర్ బోల్తాపడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య మహేశ్వరి, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.



ఆలయాల నిర్మాణాలకు నాగేష్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆరూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి ఆలయాల నిర్మాణాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ తనవంతు సాయంగా రూ.51,000 అందజేశారు. అనంతరం ఆయన మాటాడుతూ.. నేషనల్ హైవే పక్కన నిర్మించిన ఈ దేవాలయం మంచి ఆహ్లాదకర వాతావరణంలో ఉందని.. రాబోవు రోజుల్లో మంచి పుణ్యక్షేత్రం అవబోతుందన్నారు. ఇంత బ్రహ్మాండమైన గుడి నిర్మాణాన్ని చేపట్టిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కొనాపూర్ ఎంపీటీసీ అల్లం లలిత, రాష్ట్ర టీచర్స్ యూనియన్ నాయకులు పట్లోళ్ల చంద్ర శేఖర్, బీఆర్ఎస్ నాయకులు శివకుమార్, శ్రీకర్ రెడ్డి, మురళి, బక్కప్ప, దీవి సింగ్, తుల్జారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన ర్యాలీ




నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 3వ రోజు పెద్ద శంకరంపేటలో గ్రామ పంచాయతీ కార్మికులు శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా నిరసర ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని. వారిని రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పల్లెబోయిన రాములు చాకలి రాములు, సంగయ్య, దాసు, సురేందర్ మల్లేశం, సాయిలు, లచ్చుమ్మ, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

3

నవతెలంగాణ



మెదక్

ఆదివారం 09 జులై 2023

తాళం వేసిన ఇంట్లో చోరీ, నగదు, లాప్టాప్, బంగారం చోరీ

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసి బంగారం, నగదు దొంగలించిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హవేలీ ఘనపూర్ మండలం నాగపూర్ గ్రామానికి చెందిన బలరాంగారి జితేందర్ రెడ్డి ఈనెల రెండవ తేదిన తన ఇంటికి తాళం వేసి బంధువులు ఇంట్లో ఫంక్షన్ ఉందని కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు.శనివారం నాగపూర్ గ్రామానికి రాగా ఇంటి తాళాన్ని రంపంతో కోసి బీరువా పగలగొట్టి అందులో ఉన్న 8 గ్రాముల బంగారం, సుమారు నగదు రూ.8000 నగదు, ఒక లాప్టాప్ దొంగలించినట్లు హవేలీ ఘనాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హవేలి ఘనపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి క్లూస్ టీంను రప్పించి, స్థానిక పోలీసులతో కలిసి ఆధారాలు సేకరించారు. ఈ విషయమై ఎస్సై శేఖర్‌ను వివరణ కోరగా ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.



మూడవ రోజు కార్మికుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేటమండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె మూడవ రోజులో భాగంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి, సిబ్బందికి వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ప్రవీణ్, మల్లేశం, బత్తుల రాములు, రవి, కిషన్, శ్యామల, తిరుమల్, రాజవ్వ ఏసు, ఇందిరా, నరసవ్వ, రాజవ్వ కరోబార్ కొండల్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాముకాటుతో రైతు మృతి



నవతెలంగాణ -పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన రైతు కుమ్మరి గంగయ్య (56)పాముకాటుకు గురై మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి తిని ఇంట్లో నిద్రపోయాడు. తెల్లవారుజామున గంగయ్యకు పాము కాటు వేయడంతో, లేచి దాన్ని చంపివేశాడు. పాము కాటు వేసిన విషయాన్ని కొద్దిసేపటికి గుర్తించిన అతని కుటుంబ సభ్యులు మెదక్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గంగయ్యకు భార్య, ఒక కుమారుడు ఉన్నాడు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని 3,4వ వార్డులలో శనివారం జాతీయ ఉపాధి హామీ నిధులలో భాగంగా రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంతర్గత రోడ్డు బాగోలేనందున సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. నిజాంపేట మండల గ్రామ అభివృద్ధికై నిధులను కేటాయించి మండల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ లహరి రెడ్డి, ఉపసర్పంచ్ కొమ్మట బాబు, వార్డు సభ్యులు మావురం రాజు, తాడెం తిరుపతి, తిరుమల గౌడ్, ఏసుమని, మంజుల, గ్రామస్తులు లక్ష్మీ నర్సింలు, కిష్టారెడ్డి, సుధాకర్, ఎల్లం, లక్ష్మణ్, రమేష్, ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక మండల అధ్యక్షునికి అభినందనలు



నవతెలంగాణ-నార్సింగి

దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆత్మ గౌరవ యాత్ర దుబ్బాక పట్టణంలోని చెల్లాపూర్ గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగాగరి రవిని నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటింగ్ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, రవిలతో పాటు దుబ్బాక నియోజకవర్గ కోఆర్డినేటర్ రాజిరెడ్డి, నరేందర్, అనతుల శ్రీనివాస్, అమర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బుచ్చి రాములు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సంగారెడ్డి

కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి మండల అధ్యక్షులు సిహెచ్. బుచ్చి రాములు జన్మదిన వేడుకలు ఇరిగిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యూత్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గజమాలతో సత్కరించి శాలువా కప్పి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా బుచ్చిరాములు మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొట్టిన కారు


పలువురికి స్వల్ప గాయాలు



నవతెలంగాణ- కొల్చారం

కొల్చారం మండలం సంగాయిపేట కల్వర్టు వద్ద శనివారం ప్యాసింజర్ ఆటోను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోతంశెట్టిపల్లి నుంచి రంగంపేట వైపు వస్తున్న ప్యాసింజర్ ఆటోను వెనుక నుంచి వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో ఆటో రోడ్డు కిందికి వెళ్లి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న పలువురితోపాటు ఓ చిన్నారికి స్వల్ప గాయాలు కాగా క్షతగాత్రులను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం రంగంపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. స్వల్ప గాయాలు కావడం పట్ల పలువురు ఊపిరి పీల్చుకున్నారు.

సీసీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవం



నవతెలంగాణ- నిజాంపేట

మండల కేంద్రంలోని నస్కల్ ఎక్స్ రోడ్డు నుంచి చిలుకలమ్మ గుడి వరకు రోడ్డు బాగాలేదని పూర్తిగా బుర ద మయంతో ఉన్న రోడ్డు అని గత వారం రోజుల క్రితం 'నవ తెలంగాణ' పేపర్లో ప్రచురితమైన విషయం అందరికీ తెలిసిందే. ఈ కథనానికి స్పందించిన నిజాంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం ఎట్టకేలకు శనివారం సీసీ రోడ్డు పనులను దాదాపు రూ.25 లక్షల వ్యయంతో ప్రారంభించారు.

పంచాయతీ కార్మికుల సమ్మె.

నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ మూడు నెలల జీతాలు ఇప్పటివరకు ఇవ్వలేరని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మండిపడ్డారు. గ్రామపంచాయతీలో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, ప్రతి నెలకు వేతనం చెల్లిస్తేనే పనిచేస్తామన్నారు. లేదంటే ధర్నా చేస్తామని హెచ్చరించారు. జీతం రూ.19500లకు పెంచాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



భక్తుల సౌకర్యార్థం వంతెన

- ఏడుపాయల బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, మహిళా చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి





నవతెలంగాణ-కొల్చారం

భక్తుల సౌకర్యార్థం కోసమే మంజీరా నదిపై రూ.3131.50 లక్షలతో వంతెన నిర్మాణం చేపట్టి లాంఛనంగా ప్రారంభించుకోవడం సంతోషకరమని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని ఏడుపాయల దేవస్థానానికి వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ని జిల్లా కలెక్టర్ రాజేష్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఆలయ పండితులు పూర్ణకుంభంతో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏడుపాయల రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య, సాగునీటి రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా మంజీరాపై వంతెనతోపాటు రెండు వరుసల రోడ్డును నిర్మించుకోవడం ఎంతోమంది ప్రయాణికులకు సులభతరమైందన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఏడుపాయల దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు. గతంలో ఏడుపాయల దుర్గమ్మను భక్తులు దర్శించుకోవాలంటే సరైన సౌకర్యాలు, రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సారధ్యంలో రహదారుల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పిటిసి మేఘమాల సంతోష్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, ఏడుపాయల ఈవో శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్, యువత విభాగం అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, మండల యువ నాయకులు రవితేజ రెడ్డి, ఆత్మకమిటి డైరెక్టర్ అంజనేయులు, గౌడ సంఘం మండల అద్యక్షుడు వెంకట్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం ముమ్మరం చేయాలి

యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి శ్రావణ్ కుమార్ రావు



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండల పరిధిలో ధర్మసాగర్ గేట్ వద్ద యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో బూత్ జోడో యూత్ జూడో కార్యక్రమం అవగాహన సదస్సు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధన్సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి శ్రవణ్ కుమార్ రావు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ రియాజ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు బూత్ జోడో యూత్ జూడో కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించి విజయవంతం చేయాలన్నారు. వరంగల్ డిక్లరేషన్‌పై ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు ఏకకాలంలో రెండు లక్షల మాఫీ చేస్తామని, ఇందిరమ్మ రైతు భరోసా పథకం ద్వారా భూమి ఉన్న కౌలు రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.15 వేలు, భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు భూమిలేని రైతులకు సైతం రైతు బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. టిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలియజేయాలన్నారు. బూత్ లెవెల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హత్నూర అధ్యక్షులు కృష్ణ కొల్చారం అధ్యక్షుడు రాజు వెల్దుర్తి మహేష్ శివంపేట శీను కౌడిపల్లి కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్ పోచయ్య నాయకులు మహేందర్ నాయక్ వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



నవ తెలంగాణ-టేక్మాల్

పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయే మహానేత డా.వై యస్ రాజశేఖర్ రెడ్డి అని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం టేక్మాల్ మండల కేంద్రంలోని స్థానిక గాంధీభవన్‌లో డా.వై యస్ ఆర్ 74వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుల మాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయులు స్వర్గీయ డా.వై. యస్. ఆర్ అని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్, ఏక కాలంలో రైతు రుణమాఫీ అమలు చేసి రైతన్నలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి డా.వై యస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ,108 అంబులెన్స్, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి ఎన్నో గొప్ప పథకాలు తెచ్చిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. అటువంటి గొప్ప మహనీయున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి , తెలుగు ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తుల కిషోర్, కో ఆప్షన్ సభ్యులు మజర్, దన్నారం సర్పంచ్ గౌతమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సాగర్, టేక్మాల్ మాజీ ఉప సర్పంచ్ శివ మల్లయ్య, కాంతం, చల్ల అనిల్, చల్ల అశోక్, నాగులపల్లి శివ గౌడ్, మట శేషు, మంగలి సంగమేష్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం కంటే మించిన దానం లేదు

మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఆపద సమయంలో ఒక రక్తదాత నలుగురి ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. మండలంలోని సర్ధన గ్రామపంచాయతీ ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, సర్ధన సేవా సమితి ఆధ్వర్యంలో సర్ధన గ్రామంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతకు రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మారుమూల ప్రాంతాలకు రెడ్ క్రాస్ సేవలు విస్తరింపజేయాలని సూచించారు. సర్ధన గ్రామంలో గ్రామ సొసైటీ,. ఇండియన్ రెడ్ క్రాస్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ప్రోత్సహించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భవిష్యత్తులో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాచైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలనుంచి 55 సంవత్సరాల వరకు, అలాగే 45 కేజీల పైన బరువు ఉన్న ప్రతి యువతీ, యువకులు కూడా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్ యువతను ఒక తాటిపై నిలపడానికి కృషి చేసి రక్తదాన శిబిరానికి రూపకల్పన చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి. లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జి శ్రీనివాస్ శర్మ, మేనేజింగ్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, వంగరి కైలాసం పాల్గొని శిబిరంలో సేవలందించారు..అలాగే ఈ కార్యక్రమాన్ని సర్ధన సేవా సమితి గౌరవ అధ్యక్షులు బాల్ కిషన్ రావు అలాగే కోశాధికారి కె. వెంకటేశం, గ్రామ సర్పంచ్ సుభాష్, సర్ధన సేవా సమితి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని యువతను రక్తదాన శిబిరానికి ప్రోత్సహించి కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో కృషి చేశారు.

కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తే సస్పెండ్ చేస్తారా

నవతెలంగాణ-వెల్దుర్తి : కాంగ్రెస్ పార్టీ పతనానికి దారి తీస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నంబూద్రి గుప్తా వెంకట్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు పార్టీ పటిష్టత కోసం పాటుపడిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న వెల్దుర్తి మండల సీనియర్ నాయకులను మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి టీపిసిసి రాష్ట్ర మత్స్య విభాగం కార్యదర్శి తలారి మల్లేశం కలాం శెట్టిపల్లి గ్రామానికి చెందిన వెంకటరెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఎంత వరకు సమంజమన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఏ నాయకుడు ఎలా పని చేస్తున్నారో తెలియకుండా సస్పెండ్ చేయడం తగదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడంలో ఆయన వెంట ఉండి పార్టీ పటిష్టత కోసం పనిచేసిన వారిని సస్పెండ్ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సీనియర్ నాయకుడు నంబుదీప్త వెంకట్ రెడ్డితోపాటు మరికొంతమంది ఉన్నారు.



కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి రూ.2 లక్షలు

ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసిన జెడ్పీటీసీలి



నవతెలంగాణ-నార్సింగి

జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి నార్సింగి మండల అభివృధి కొరకు నిధులు మంజూరు చేయిస్తూ, చేస్తూ తన దైన శైలిలో దూసుకుపోతున్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా ఎంపీ లాడ్స్ నిధులు అయినా, తన పరిధిలోని జెడ్.పీ నిధులు అయినా సరే మండలంలో వివిధ గ్రామాలలో అభివృధి పనులకు మంజూరు చేయిస్తూ మండలానికి అభివృధి పదంలో నడుపుతున్నారు. వివిధ గ్రామాల్లో రోడ్డు, కల్వర్టు నిర్మాణం కొరకు, పాఠశాల భవనం, ప్రహరీ నిర్మాణం దాదాపు రూ.52 లక్షలు, మైనారిటీ కమ్యూనిటీ హాల్ కొరకు రూ.10 లక్షలు, వివిధ కుల సంఘాల భవనాలకు అవసరమైన నిధులను మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. అలాగే ఈ సారి నార్సింగి మండల కేంద్రంలో కుమ్మరి సంఘం భవన నిర్మాణం కోసం రూ.2 లక్షలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ పత్రాలను కుమ్మరి సంఘం అధ్యక్షుడు మైలారం బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్ అంటేనే అభివృద్ధి అని అన్నారు. మండలంలోని అభివృధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నందుకు జిల్లా మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ చైర్మెన్ హేమలత గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కుమ్మరి సంఘం అధ్యక్షుడు బాబు మండలంలో జెడ్పీటీసీ జరుపుతున్న అభివృధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. సంఘం భవన నిర్మాణం కొరకు నిధుల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీతో పాటు కుమ్మరి సంఘం అధ్యక్షుడు మైలారం బాబు సంఘం సభ్యులు కిష్టయ్య, వెంకటి, శ్రీనివాస్, బాగయ్య, సిద్ధిరాములు, బిక్షపతి, హరిబాబు, రాజు పాల్గొన్నారు.

పంటలు బాగా పండాలి



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం ఆషాడం బోనాలు జాతర నిర్వహించనున్నారని నార్సింగి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, అమ్మవారు అందరినీ చల్లగా చూడాలని కోరారు. ఆషాఢం అమ్మవారి బోనాలలో భక్తులు అందరూ పాల్గొని, అమ్మవారికి బోనాలను సమర్పించి, భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని బాబు కోరారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని ఇరువురు బాధిత కుటుంబాలను శనివారం జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి బాలయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా 5 వేల ఆర్థిక సాయం అందజేశారు .అదేవిధంగా సికింద్రాబాద్ గ్రామానికి చెందిన రాంబాబు అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి. రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో పిల్లుట్ల మాజీ ఎంపీటీసీ నాగమణి బాలేష్, బుర్ర ఆంజనేయులు, గౌడ్ పిల్లి శివకుమార్ లచ్చయ్య రమేష్ కిష్టయ్య, సికింద్రాబాద్, ఉపసర్పంచ్ నర్సింలు ,నరేష్ శ్రీకాంత్, పాల్గొన్నారు .




రామానుజన్‌కు ఎల్‌వోసి అందజేత

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన రామానుజన్ హైదరాబాదులో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. శనివారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి కృషితో జెడ్పీటీసీ రమేష్ గౌడ్ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సమక్షంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.





మార్పు కోసం మహాఉద్యమం కరపత్రం విడుదల



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంగునూరు శాఖ ఆధ్వర్యంలో మార్పు కోసం మహా ఉద్యమం కరపత్రాన్ని శనివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ వివేక్ మాట్లాడుతూ 'రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.5300 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు, నంగునూరు కేంద్రంలో ఉన్నటువంటి వసతి గృహాన్ని పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి, రాష్ట్రంలో ఉన్నటువంటి 15,000 మంది టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్ర నూతన శాఖను ప్రకటించారు.మండల కన్వీనర్‌గా రాజు, కృష్ణ ప్రసాద్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ అజయ్, హాస్టల్ కన్వీనర్ నాగేష్ , జూనియర్ కాలేజ్ ఇంచార్జి చరణ్, మోడల్ స్కూల్ ఇంచార్జి లోకేష్, నగర బాధ్యులు సాయి ,బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి శుభవార్త



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గంలోని 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వరకు వయసు కలిగి డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించడం జరుగుతుందని ములుగు డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి తెలిపారు. శనివారం నవతెలంగాణతో మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు డ్రైవింగ్ లైసెన్స్ అప్లికేషన్స్‌ను గజ్వేల్‌లోని మినీ సీఎం క్యాంపు కార్యాలయంలో తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ధరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు, టెన్త్ సర్టిఫికెట్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, గజ్వేల్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో జిరాక్స్ పత్రాలను ఇవ్వాలన్నారు. ఈ సదవకాశాన్ని డ్రైవింగ్ లైసెన్స్ లేని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి



- నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాలకు సామాజిక భవనాలు నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మంత్రి హరీష్ రావు గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. 2023 ఎన్నికల్లో గజ్వేల్‌లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి విజయం సాధిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు.

ఘనంగా ఉమ్మడి వైఎస్ఆర్ జయంతి



నవతెలంగాణ-చేర్యాల

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో టీపీసీసీ మాజీ చీఫ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య,టీపీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వర్గీయులు వేరువేరుగా వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇరు వర్గీయుల నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నాల వర్గీయులు కాంగ్రెస్ చేర్యాల పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు, ఎలుగల మల్లేశం,అంబాల నాగేశ్వర్ గౌడ్, కాటం శ్రీనివాస్, కూరపాటి మధుసూదన్, కూరెళ్ల యాదగిరి, ప్రతాప్ రెడ్డి వర్గీయులు మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, మంజ మల్లేశం, ఉట్లపల్లి శ్రీనివాస్, రాగుల శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టి ఉపేందర్ తుమ్మలపల్లి శ్రీనివాస్, బుట్టి యాదగిరి, దాసరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత ముఖ్యమంత్రి జయంతి వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి 78వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన నంగునూరుతో పాటు మగ్దుంపూర్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మగ్దుంపూర్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, నంగునూరులో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్సార్ మండల కన్వీనర్ ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఘనత వైయస్సార్‌దేనని అన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ఆదుకున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బడె అశోక్, ఏళ్ల తిరుపతి రెడ్డి, బడుగు సదానందం, వి. రాజిరెడ్డి, పాలెపు కనకయ్య గౌడ్, యస్. శివశంకర్, నగేష్, నవీన్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పార్ట్ టైమ్ టీచర్ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాలల్లో (హిందీ మహిళలు), ఆంగ్లం, గణితం, భౌతిక, సాంఘిక శాస్త్రం బోధించడానికి పార్ట్ టైమ్ టీచర్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయకర్త నిర్మల తెలిపారు. పై పోస్టులకు డిగ్రీ, పీజీ, బీఈడీ అర్హత అని, నర్స్ పురుషులు అర్హతలు జి .ఎన్.ఎం , ఇ టి పురుషులు అర్హతలు ఎం టెక్ (ఎలక్ట్రానిక్స్), సి జి టి కోర్ మహిళలు అర్హతలు ఎం ఎస్సీ వస్త్ర, ఫ్యాషన్ డిజైన్, బిఎస్సీ. ఫ్యాషన్ డిజైన్ అర్హతలు కలిగి ఉండాలన్నారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానించామని, అభ్యర్థులు జూలై 12న మిట్టపల్లి గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే డెమోకు హాజరు కావాలన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.

మృతుని కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందించిన ఎంపీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ సభ్యుడు కొలుపుల శ్రీనివాస్ గత పది నెలల క్రితం మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ కొలుపుల శ్రీనివాస్ మృతి చెందడంతో టిఆర్ఎస్ సభ్యత్వ భీమా పథకం ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును నియోజవర్గమైన దుబ్బాక పట్టణంలో శనివారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా మృతుని సతీమణి కొలుపుల మహేశ్వరి, శ్రీనివాస్ కుమారుడు నవీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దౌల్తాబాద్ సీనియర్ ఆంధ్రజ్యోతి జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి ఎప్పుడు అండగా ఉండి భరోసా కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు, దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల రాజిరెడ్డి, దౌల్తాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొమిర పూజిత వెంకటరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్, తుమ్మ శ్రీనివాస్, యాదగిరి, సంభాగ యాదగిరి తప్పు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎల్ఎఫ్ 17వ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

టీఎల్ఎఫ్ 17 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు కైలాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్ది రాజు టిఎల్ఎఫ్ ప్రాధాన్యతను , విధివిధానాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి వి రావు , ఉపాధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పిటిసి రణం జ్యోతి , జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్ అన్నారు. మండల పరిధిలోని గొడుగుపల్లి గ్రామంలో శనివారం వికలాంగుల వ్యక్తిగత ఆర్టీసీ పాసులు పంపిణీ చేశారు. అదే మాదిరిగా బస్సు గ్రామ అధికారులు మాట్లాడుతూ ఆర్టీసీలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థుల బస్సు పాసులు, వికలాంగుల పాసులు గాని శుభకార్యాలకు అద్దెకు బస్సులనుగాని మహిళలకు టీ9 టికెట్ ద్వారా రాయితీగాని సీనియర్ సిటిజన్ మగవారికి టి9 టికెట్ ద్వారా రాయితీగాని సిటీ బస్సులలో టి24 టికెట్స్ గురించి వివరించి ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని దొంతుల కృష్ణ , కౌకూరి సిద్దిరాములు కోరారు.

జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి









నవతెలంగాణ-దుబ్బాక రూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె బాట పడితే.. వారిని అధికారులు, ప్రజా ప్రతినిధులు వేధింపులకు గురిచేస్తున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ జిల్లా చైర్మన్ తునికి మహేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల్లో వివిధ రకాల పనులు చేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, జీఓ నెం. 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాక మండల కేంద్రంలో జీపి కార్మికుల 3వ రోజు చేస్తున్న సమ్మెకు తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 499 గ్రామ పంచాయతీలలో సుమారు 3000 మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారన్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్స్ వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నారు. సర్పంచ్ ఇష్టారాజ్యంగా పంచాయతీలలో కొత్త కార్మికులను నియమిస్తున్నారు. అప్పటికే నియమించబడిన పాతవారి వేతనాలనే కొత్తవారికి కలిపి పంచడంతో అనేక పంచాయతీలలో అతి తక్కువ వేతనాలకు కార్మికులు పనులు చేస్తున్నారన్నారు. పంచాయతీలలో కొత్తగా కార్మికులను నియమిస్తే గ్రామ పంచాయతీ తీర్మానంతో, డి.పి.ఓ ఆమోదం తర్వాతనే ఈ నియామకాలను చేయాలని, అక్రమ నియామకాలను అరికట్టాలన్నారు. కార్మికవర్గం ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 కోడ్లు గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని మండిపడ్డారు. ప్రత్యేక తరహా నిర్ణయాత్మకమైన ఉద్యోగ భద్రతకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. కానీ అందులో ఏ ఒక్క వాగ్దానాలు ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉవ్వెత్తున చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి.భాస్కర్, సాదిక్, గ్రామ పంచాయతి యూనియన్ నాయకులు శ్రీనివాస్, ప్రశాంత్,కార్మికులు రవి,శ్రీకాంత్, దుర్గవ్వ,ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేకపోతే సమ్మెను తీవ్రతరం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాములు గోపాల స్వామి హెచ్చరించారు. శనివారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట 3వ రోజు కొనసాగిన సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానన్న హమిని తుంగలో తొక్కిందన్నారు. గ్రామపంచాతీ కార్మికుల నష్టం చేసే విధంగా జీవో నెంబర్ 51 తీసుకోవచ్చు మల్టీ పర్పస్ విధానాన్ని అమలు చేస్తుందన్నారు. కారోబార్, స్వీపర్ లు అన్ని రకాల పనులు చేయడం అంటే నైపుణ్యం మీద ఆధారపడి ఉండాల్సి ఉంటుందన్నారు. వెంటనే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అర్హత కలిగిన కరోబర్లను జూనియర్ పంచాయతీ సెక్రటరీగా ప్రమోషన్ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామపంచాయతీ కార్మికుడు చనిపోతే ఎక్స్ గ్రేస్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, హుస్నాబాద్ మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ చైర్మన్ దుర్గయ్య నాయకులు సదానందం, మైబెల్లి, సంపత్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి జరిగే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీ ఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వానికి గత పది సంవత్సరాల నుండి అనేక దపాలుగా వినతి పత్రాల ద్వారా చర్చల ద్వారా పరిష్కరించాలని కోరామని ఇప్పటికీ సమస్యలు పరిష్కరించడం లేదని సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం తమ చిత్తశుదిన్ని నిరూపించుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పీఆర్సీలో నిర్ణయించిన రూ.19 వేలు వేతనంగా చెల్లించాలన్నారు. కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని సమ్మెను విచ్చిన్నం చేసే కుట్రలు ఆపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెలో సీఐటీయూ మండల కన్వీనర్ సందిటి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు కె .వెంకటాచారి గ్రామపంచాయతీ సంఘం నాయకులు ఏం.స్వామి మహాలక్ష్మి, భాస్కర్, నాంపల్లి, తిరుపతి, నాగరాజ్, శ్రీనివాస్, నర్సింలు, నరేష్, యాదగిరి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ వంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తాము రాత్రి పగలు తేడా లేకుండా పనిచేసినా పనికి తగ్గ వేతనం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగులంగా కనీస వేతనాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఈ సమ్మెను విరమించబోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు,తదితరులున్నారు .

సీపీఎస్ వద్దు పాత పెన్షన్ ముద్దు



నవతెలంగాణ-సిద్దిపేట

సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట ఉరితాడుగా మారిందని, సీపీఎస్ వద్దు పాత పెన్షన్ ముద్దు అని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్, తెలంగాణ స్టేట్ కంట్రీబ్యుట్రీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేవరాజు అన్నారు. పాత పెన్షన్ సాధన కోసం టీఎస్ సీపీఎస్ఈయు ఆధ్వర్యంలో ఈ నెల 16న జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్‌లో ప్రారంభం కానున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర గోడపత్రికను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం సాధించేందుకు అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాత పెన్షన్ సాధన సంకల్పయాత్ర చేపట్టామన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోతే "అభి నహి తో కబీ నహి" అన్న నినాదంతో ఆగస్టు 12న పెద్ద ఎత్తున చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్ రెడ్డి, తెలంగాణ స్టేట్ కంట్రీబ్యుట్రీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శశి కుమార్, యూటిఎఫ్, తపాస్, పిఆర్‌టీయూ, ఎస్ జిటి, పిఈటిఏ టీఎస్, డి టి ఎఫ్, ఎస్ టి యూ, అర్ పిపిటీఎస్, టి.ఎస్. పి.టి.ఏ., టి పిటిఎఫ్, రెవెన్యూ ఎంప్లాయీస్ యూనియన్, టి ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్, టి జీజి ఎల్ ఏ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు విక్రమ్ రెడ్డి, శశి కుమార్, వెంకటరాజం, రంగారావు , భూపాల్, యాదగిరి, సురేశ్ కుమార్, రవి, సతీష్, రాజిరెడ్డి , రఘు వర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీరామ్, సిద్ది వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడోద్దు అండగా ఉంటా

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మధురగళ్ళ రాములు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేట ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందిన, పెద్ద గొల్ల ఎల్లయ్య అడవి పందుల దాడిలో గాయపడిన విషయాలను ప్రముఖ దినపత్రికల్లో వచ్చిన కథనాలను చూసి శనివారం బాధిత కుటుంబాన్ని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ పరామర్శించారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉండేందుకు కూడా ఇల్లు లేకపోవడం చాలా బాధాకరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని సీసీ రోడ్డు మీద వేసుకొని అంత్యక్రియలు చేయడం చాలా బాధాకరమన్నారు. నిరుపేద కుటుంబాల జాబితాను తయారు చేయాలని వైసిపి అల్లి శేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిత్తారి గౌడ్‌ను కోరారు. బాధిత కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సాయం చేశారు. మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, గ్రామ సర్పంచ్ కళాలి చిత్తారి గౌడ్, వైస్ ఎంపీపీ శేఖర్ రెడ్డి, మండల యువజన నాయకులు నర్రా రాజేందర్, గ్రామ అధ్యక్షుడు రమేష్ ఏఎంసిపి డైరెక్టర్ నాగరాజు గౌడ్ గ్రామ ఉపాధ్యక్షుడు నాగరాజు, కమ్మరి బాలచారి, రాజు, దాసు, డైరెక్టర్ నల్ల అంజనేయులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింటూ, డైరెక్టర్ మురళి, రాయపోల్ మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్ చారి, స్వామి , నర్సింగరావు ప్రవీణ్, ప్రశాంత్, రాజు, రాజలింగం గౌడ్ బి.ఆర్.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టులకు దళిత బంధు అందిస్తాం

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

దళిత జర్నలిస్టులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా దళిత బందును వర్తింపజేయడం జరుగుతుందని మెదక్ ఎంపీ బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో దళిత జర్నలిస్టులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కలవడంతో వారికి సానుకూలంగా స్పందించి వారికి దళిత బందును వర్తింపజేసే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల పాత్ర చాలా విలువైనదన్నారు. ప్రభుత్వం ఇళ్లస్థలాలతోపాటు, దళిత జర్నలిస్టులకు తప్పనిసరిగా దళిత బందు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీసీ జర్నలిస్టులకు లక్ష రూపాయల రుణ సహాయాన్ని కూడా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు కాల్వ లింగం, ఎల్లం మిరుదొడ్డిమహేష్, పుట్ట రాజు , రవీందర్, ఆస్కరాజు, బాల నర్సయ్య నాగార్జున మహేష్ ప్రసాద్ కరుణాకర్, దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు

జంగం మహేశ్వరులకు ప్రాధాన్యత ఇస్తున్న సీఎం

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర అవిర్భావం తరువాత ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేసిన కేసీఆర్ ఆ దిశగా అనేక ఆలయాలను అభివృద్ధి చేశారని, దూప దీప నైవేద్య పథకం కింద గ్రామీణ ప్రాంత అర్చకులకు వేతన సదుపాయం కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపింది కేసీఆర్ అని అన్నారు. మంత్రి హరీష్ రావు సహకారంతో త్వరలో గజ్వేల్‌లో జంగమ సమాజానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేస్తామని ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన జంగమ సమాజ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు శివప్రసాద్, నాయకులు శివ కుమార్, జంగం నాగరాజు, గజ్వేల్ జంగం సమాజ గౌరవ అధ్యక్షులు మఠం శివకుమార్, అధ్యక్షులు జంగం వీర భద్రయ్య, ప్రధా న కార్యదర్శి మఠం నవీన్ కుమార్, నాయకులు విభూతి చంద్రం, పుల్లూరి శివ శంకర్, విభూతి సంతోష్, మఠం వీర భద్రయ్య, మహిళ నాయకులు శ్రీమతి రేఖ దేవి, పాల్గొన్నారు.

జ్యోతి బసు జీవితం యువతకు స్ఫూర్తిదాయకం



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అయిదుసార్లు కమ్యూనిస్టు పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సుదీర్ఘకాలం పరిపాలించిన సీపీఐ(ఎం) మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. జ్యోతి బస్సు 109వ జయంతి సందర్భంగా శనివారం రోజున సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే కమ్యూనిస్టు పార్టీని ఒక రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చి 25 సంవత్సరాలు అప్రతిహతంగా పరిపాలన సాగించినా, చిన్న అవినీతి కూడా జరగకుండా మచ్చలేని పరిపాలన సాగించిన కమ్యూనిస్టు నాయకుడు జ్యోతి బసు అని కొనియాడారు. భూ సంస్కరణలు అమలు చేసి కమ్యూనిస్టు పార్టీ నినాదమైన దున్నేవానికి భూమి కావాలని నినాదాన్ని అమలుచేసి 25 లక్షల ఎకరాల భూములు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసిన గొప్ప నాయకుడన్నారు. విద్యార్థి దశ నుండే కమ్యూనిజాన్ని ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని అధ్యయనం చేసి, మార్క్సిజాన్ని వంట పట్టించుకోని తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడన అలుపెరగని పోరాటాలు సాగించారన్నారు. దేశంలోనే ప్రత్యామ్నాయ రాజకీయాలను దేశం ముందు ఉంచిన గొప్ప దర్శనికుడని అన్నారు. 1914 జూలై 8న కలకత్తాలో జన్మించిన జ్యోతి బస్సు విద్యార్థి దశ నుండే పోరాటాలను సాగిస్తూ స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొన్న సమరయోధుడని ఆ వీరుని స్ఫూర్తితో యువత ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడు శోభన్ నాయక్, సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, మాజీ సర్పంచ్ కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, తాటికొండ రవి, చల్లారపు తిరుపతిరెడ్డి, దాసరి ప్రశాంత్, నాయకులు జాలిగపు శిరీష, రెడ్డమైన అరవింద్, కొండం సంజీవ్, శేఖర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మరింత కాంతి వంతంగా పట్టణ ప్రధాన రహదారులు

- విద్యుత్ దీపాల పనులను ప్రారంభించిన సుడా చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ - సిద్దిపేట

పట్టణాన్ని మహా నగరాలకు ఏమాత్రం తీసి పోకుండా మంత్రి హరీశ్ రావు సుందరీకరిస్తున్నారని సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. హైదరాబాద్, ముంబై వంటి నగరాల్లో మాత్రమే కనబడే వుట్పాత్ ఎలివేషన్ లైట్లను సిద్దిపేటలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. సుడానిధులతో సిద్దిపేట పట్టణంలోని మెదక్ రోడ్డు, కరీంనగర్ రోడ్డులో ఏర్పాటు చేయనున్న ఎలివేషన్ లైట్ల పనులను కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిల్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ రోడ్‌లో లైట్ల ఏర్పాట్ల కోసం కోటి 50 లక్షల రూపాయలు, కరీంనగర్ రోడ్డులో కోటి రూపాయల సూడా నిధులు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ సుందరి కరణ పనులను మరొక నెల రోజుల్లోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. సుందరీకరణ కోసం సుడా నిధులు కేటాయించినందుకు సుడా చైర్మన్ రవీందర్ రెడ్డికి, పాలకవర్గానికి మున్సిపల్ పాలకవర్గం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు సుందర్, నాగరాజు రెడ్డి, సాయి ఈశ్వర్ గౌడ్, లక్ష్మణ్, నాయకులు ఆనంద్, తిరుమలరెడ్డి, మేర సత్తయ్య మొయిజ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు

- ధ్వజస్తంభ దాతగా నిలిచిన సంతోష వెంకటేష్
- శ్రీ పెద్దమ్మ క్షేత్ర అభివృద్ధికి సహకారం అందిస్తా
- సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్



నవతెలంగాణ-వర్గల్

ప్రకృతిని పరిరక్షిస్తున్న గ్రామ దేవతలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరాధ్య దైవంగా నిలుస్తున్నట్లు వర్గల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేష్ పేర్కొన్నారు. మీనాజీపేటలోని శ్రీ పెద్దమ్మ ఆలయం వద్ద రూ2 లక్షల వ్యయంతో ధ్వజస్తంభ ప్రతిష్ట దాతగా నిలిచారు. కాగా ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం సంతోష వెంకటేష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజుల కులదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లిని ఆరాధిస్తూ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. దీంతో ప్రజల్లో భక్తి భావం , ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామాల్లోని దేవతా రూపాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధించడం , ఉత్సవాలు, జాతరలు నిర్వహించడం గ్రామీణ సాంప్రదాయమని తెలిపారు. గ్రామ రక్షకులుగా పొలిమేర్లలో దేవతలు కాపు కాస్తారని ప్రజల నమ్మకమని, తమ కుటుంబాలను చల్లంగా చూడాలని , పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఏటా సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తోందని చెప్పారు . ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నం అంజనేయులు ముదిరాజ్, ఎంపీటీసీ నీల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కీసర వెంకటేష్, సర్పంచ్ లక్ష్మి సత్యం , ఉప సర్పంచ్ సహదేవ్ , సంఘం నేతలు నీల మల్లేష్ ముదిరాజ్ , యాదగిరి ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్ , పెంటయ్య , రామచంద్రం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి శ్రీ పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు .

డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఎంపిక దరఖాస్తు



నవతెలంగాణ- దౌల్తాబాద్ : నియోజవర్గ కేంద్రమైన దుబ్బాకలో శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడైన కొత్త ప్రభాకర్ రెడ్డికి డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తును సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్ రెడ్డి అందజశారు. వీరితోపాటు మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ
సిద్దిపేట
ఆదివారం 9 జులై 2023







నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తుకు చేశారు. వైయస్ఆర్ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.ఆయన అకాల మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. వైఎస్సార్ హయాంలో రైతే రాజు అనే నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్లిన ఘనత వైఎస్ఆర్ కే దక్కుతుందన్నారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించమన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి,పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములు గౌడ్,యువజన అధ్యక్షులు హానుమండ్ల నాగరాజు నేత, మండల అధ్యక్షులు ఏర్ల రాజశేఖర్ రెడ్డి, నాయిని తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే కృపానందం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు అక్కరం యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిల్లు రెడ్డి, దేవులపల్లి ఆంజనేయులు యాదవ్, జహంగీర్, క్యాసరం బాబా,కాళ్ళ సాయి,కొత్తపేట కర్ణకార్ రెడ్డి, శివులు,దయ్యాల యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గండిపల్లి రిజర్వాయర్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2007లో గండిపల్లి రిజర్వాయర్ కు వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని తెలిపారు. కుర్చీ వేసుకొని కూర్చుండి నేను ఈ రిజర్వేయర్ ను కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పటికి పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. దీనికంటే వెనుక మొదలైన రంగనాయక సాగరు, కొండ పోచమ్మ రిజర్వాయర్లు పూర్తిచేసుకుని హుస్నాబాద్ ప్రాంతాన్ని చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయిందని చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని, ఇప్పటికి చాలా పనులు పూర్తి కాకుండా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు చింతల బాలరాజు, మాజీ ఎంపీటీసీ మేక రమేష్, మాజీ ఎంపీటీసీ ఏలేటి స్వామి రెడ్డి, గండిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బందారం రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాంద్రాల దాము, ఏలేటి మోహన్ రెడ్డి, చౌటపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పులికాసి రమేష్, త్రిమూర్తి,బందారం శ్రీనివాస్, మోహన్, గౌరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు చీకట్ల కిష్టయ్య, బెజ్జంకి సారయ్య, అంతక పేట గ్రామ శాఖ అధ్యక్షుడు కాశ బోయిన రవి, గోల్కొండ రవి, నూకల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి సాగునీటిని అందించేందుకు గౌరవెళ్ళి, గండిపెళ్ళి ప్రాజెక్ట్‌కు ఆయన మొదటగా శ్రీకారం చుట్టారన్నారు. తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల రీత్యా ట్రయల్‌రన్‌ను నిర్వహించారన్నారు. ఉచిత విద్యుత్, 108, 104, ఫీజు రీయింబర్స్‌మెంట్, పెన్షన్‌లతో పాటు పలు సంక్షేమ పథకాలను ఆయన ప్రవేశపెట్టి పేద కుటుంబాలకు చేయూతనిచ్చారన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజ్, మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు భీంరెడ్డి తిరుపతిరెడ్డి, బోయిని అశోక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్, బైరి సుధాకర్, చెప్యాల రవీందర్, అన్నాడి రాజేందర్‌రెడ్డి, మంద కిష్టయ్య, రాకేష్, మొగిలయ్య, సుదగోని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో అప్తాలమిక్ నర్సింగ్ అసిస్టెంట్ (ఓఎన్ఏ), విజన్ టెన్నిషియన్ (వీటీ) కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలని ఆసుపత్రి కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఓఎన్ఏ కోర్సుకు పదవ తరగతి, ఇంటర్ ఒకేషనల్ చేసిన మహిళలు అర్హులన్నారు. అలాగే వీటీ కోర్సుకు ఇంటర్ పూర్తి చేసిన పురుషులు, మహిళలు అర్హులన్నారు. 18 నుంచి 23 సంవత్సరాల వయస్సు కల్గిన అభ్యర్థులు ఈనెల 18న సిద్దిపేట లోని కృష్ణ సింధూర కంటి ఆసుపత్రిలో నిర్వహించే వ్రాత పరీక్షలకు హజరు కావాలన్నారు. ఎంపికైన వారికి ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. మరిన్ని వివరాలకు శ్రీనివాస్ సెల్ 9177565637లో సంప్రదించాలన్నారు.

కులవివక్షకు గురి చేస్తున్న దుండగులను కఠినంగా శిక్షించాలి



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

జగదేపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో కుల వివక్షకు గురి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బక్కెల్లి బాలకిషన్, కర్రోల్ల నవీన్ అన్నారు. కుల వివక్షకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏవో అబ్దుల్ రహమాన్, సీపీ కార్యాలయంలో డీసీపీ మహేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలూన్ షాపులో ఎస్సి లకు క్షవరం చేయమని, చెట్టుకింద చేస్తామని కులవివక్షకు గురి చేశారని తెలిపారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, మరి కొందరు పెద్దలు గత నెల 8న దశాబ్ది దినోత్సవాల సందర్భంగా చెరువు పండుగ ఏర్పాటు చేసినప్పుడు అన్ని కులాలకు భోజనాలు పెట్టారని, దళితులు మీరు వడ్డిస్తారా అంటూ అవమానించారని తెలిపారు. ఈ నెల 5న సెలూన్ షాప్‌లక్ష మాదిగలకు క్షవరం చేయమని అవమానించారని తెలిపారు. కుల వివక్షత రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో ఉన్న ప్రతి ఒక్కరిపై ఎస్సి, ఎస్టీ అత్యాచార నిరోధ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నరసింహులు కర్ణాకర్ కనకయ్య రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని వరదరాజ పూర్ గ్రామలో గల వీరాంజనేయ దేవాలయంలో రత్నశ్రీ భారత్ గ్యాస్ ఏజెన్సీ అధినేత సంజయ్ కుమార్ దంపంతుల పెళ్లి రోజు సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రవికంటి అభిలాష్, అమర నాగేందర్, దొంతుల సత్యనారాయణ, నేతి శ్రీనివాస్, రత్న శ్రీ భారత్ గ్యాస్ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మందచేత



నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని మహమ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన అన్నా రెడ్డి గారి మహేందర్ రెడ్డికి, మల్లారెడ్డి అత్తమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం జరిగిందని వారి కుటుంబానికి రూ.60 వేల చెక్కును జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ స్వగృహమైన గొడుగుపల్లిలో అందజేయడం అందజేయడం జరిగింది. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు కోఆప్షన్ సభ్యుడు రహీముద్దీన్ పాల్గొన్నారు.

మహంకాళి ఉత్సవాలకు ఎంపీకి ఆహ్వానం



నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఆదివారం నుండి జరిగే మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగిందని బేగంపేట గ్రామ సర్పంచ్ మద్ద ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం ఎంపీని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్భంగా రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ఆదివారం నుండి అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలందరూ కలిసి ఉత్సాహంగా నిర్వహించే మహంకాళి బోనాల ఉత్సవాలకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆహ్వానించి అమ్మవారి దర్శనం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. వెంటనే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పందించి బోనాలు ఉత్సవాల్లో పాల్గొంటానని తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి సర్పంచ్ కరుణాకర్, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు తిగుళ్ళ స్వామి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు జాఫర్, టిఆర్ఎస్ నాయకులు ఓగ్గు మల్లేశం, తౌర్రి కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణులకు వరం



నవతెలంగాణ-బెజ్జంకి

ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు గొప్ప వరం లాంటివని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జెల్లా ఐలయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో బాల వికాస అధ్వర్యంలో కరీంనగర్ మెడీకవర్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిభిరాన్ని సర్పంచ్ ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 500 మంది రోగులకు ఉచిత బీపీ,మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు వంపిణీ చేశారు.మెడీకవర్ ఆస్పత్రి వైద్య బృందం,గ్రామస్తులు హజరయ్యారు.

అన్ని హంగులతో వంద పడకల మాతా శిశు ఆసుపత్రి

తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

అన్ని హంగులతో వంద పడకల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి త్వరలోనే అందుబాటులోకి వస్తుందని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో నిర్మాణం అవుతున్న వంద పడకల మాతా శిశు ఆసుపత్రి పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద పడకల మాతా శిశు ఆసుపత్రి గజ్వేల్ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరం ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టి పెట్టి 38 కోట్లతో గజ్వేల్ లో నిర్మాణం చేపడుతున్నారు అన్నారు. పనులు చివరి దశకు వచ్చాయని వారు తెలిపారు. పనులు నాణ్యతతో జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఈ ఆసుపత్రి ఉంటుందని వారు చెప్పారు. హైదరాబాదులో నీలోఫర్ హాస్పిటల్ మాదిరిగానే ఆధునితమైన వైద్యం ఇందులో అందిస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గం లోని వంటిమామిడి నుండి కొండపాక మండలం దుద్దెడ వరకు ఉన్న గ్రామాల ప్రజల కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ గజ్వేల్ పట్టణంలో ఈ ఆసుపత్రిని నిర్మిస్తున్నారు. గతంలో పాత ఆస్పత్రి స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని చివరి దశలో ఉందని ఆయన పేర్కొన్నారు. రానున్న రెండు నెలల్లో ఈ ఆస్పత్రి అందుబాటులోకి వస్తుందని వారు చెప్పారు. గజ్వేల్ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటామని వారు అన్నారు. మూడోసారి కూడా తెలంగాణ ప్రభుత్వం అధికారం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడం కృష్ణారెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ హనుమంత రెడ్డి, గజ్వేల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఉమర్, బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాల రమేష్ గౌడ్, పార్టీ నాయకులు హైమద్ పాల్గొన్నారు.

స్నేహితుడి వైద్యం కోసం బాల్య మిత్రుల తపన



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామనికి చెందిన కాస్తి సురేష్(30) గత 6 నెలలుగా తన రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. దీంతో అతను అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పరిస్థితి క్షీణించడతో హైదరాబాదులోని డెక్కన్ ఆస్పత్రిలోకి చికిత్స కోసం చేర్చారు. వీరిది కడుపేదరికం కావడంతో వైద్యం కోసం డబ్బులు లేని పరిస్థితి లేవు మరో కిడ్నీ దొరకక పోవడంతో సురేష్ తల్లి చంద్రవ్వ కిడ్నీ ఇస్తుంది. ఆర్థిక స్తొమత లేక ఇబ్బందులు పడుతున్నా విషయం బాల్య మిత్రుల దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించి స్నేహితుడి కిడ్నీ మార్పిడి బాల్య స్నేహితులు డబ్బులు పోగేసి రూ.77,700 లు వైద్యం కోసం వారికి తోచిన సహాయాన్ని హైదరాబాద్ డెక్కన్ ఆస్పత్రిలో సురేష్ సోదరుడికి అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ ఆరోగ్యం కోసం సహయం అందించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున అతడి స్నేహితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ ఆరోగ్యానికి దాతలు , మనసున్న మారాజులు సహకారం అందించాలని , సహాయం చేయాల్సిన వారు సెల్ 9666646521లో సంప్రదించాలని కోరుతున్నారు. ఆస్పత్రిలో సురేష్ వైద్య ఖర్చుల డబ్బులు అందించిన వారిలో శ్రీకాంత్, రమేష్, మనోజ్, రాజు, యాదగిరి, స్వామి, అశోక్, కుమార్, నరేష్, రాకేష్, రాజు, సంతోష్, చందు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని, సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల తరహా దుబ్బాక అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్నామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి తలపెట్టిన దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర 92వ రోజులో భాగంగా శనివారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో చెల్లాపూర్ వార్డ్ కి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి మీడియాతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని, సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల మాదిరిగా దుబ్బాక అభివృద్ధి కోసం పాటుపడుతున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తాము గెలిస్తే దుబ్బాక అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఘనంగా డీసీసీబీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలో పనిచేస్తున్న మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల సమస్యలపై, వాటి పరిష్కార మార్గాలపై



ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించడం జరిగిందని డీసీసీబీ మెదక్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు ఎస్.ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి ప్రాంతీయ ఆత్మీయ సమావేశం నిర్వహించడం తొలిసారని, ఉద్యోగుల నుండి కూడా మంచి స్పందన లభించినదని సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగులు సహకార బ్యాంకులో రెండంచెల విధానం సాధన కొరకై, బ్యాంకు అభివృద్ధికై చేపట్టవలసిన చర్యలను, ట్రాన్సర్ పాలసీ, ప్రమోషన్ పాలసీ, ఇన్సూరెన్స్ పాలసీ వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకై రాష్ట్ర, జిల్లా యూనియన్లు సంయుక్తంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర యూనియన్ నాయకులు భరత్, కొండల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు పవన్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవ తెలంగాణ మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నూతన భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో మంత్రి హరీష్ రావు సమీక్షంలో మండల పరిషత్ కార్యాలయం మరియు గ్రామపంచాయతీ తోపాటు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్ రావు సహకారంతో దుబ్బాక నియోజకవర్గం లక్ష్యంగా ఎంచుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమం ఎంతగానో చేయని జరుగుతున్నారు .ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు నూతనంగా ఏర్పాటు చేసిన మండల పరిషత్ కార్యాలయాన్ని త్వరలో ప్రారంభోత్సవ చేసుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గర్జన సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పిటిసి లక్ష్మీ లింగం, మాజీ ఎంపీపీ కవిత శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, సర్పంచులు బాల్ నర్సింలు, సిద్ధి భారతి భూపతి గౌడ్, టిఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, బాపురెడ్డి, భైరయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దయ అందరిపై ఉండాలి



నవతెలంగాణ -దుబ్బాక /దుబ్బాక రూరల్

ఆషాడ మాసం సందర్భంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుబ్బాక పట్టణం తో పాటు లచ్చ పేటలో శనివారం మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకము,అలంకరణ, కుంకుమార్చన, బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మంగళహారతులు సమర్పించారు. ఐతే ఈ ఉత్సవానికి ఎంపీ కొత్త ప్రబాక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని ఆకాంక్షించారు. అనంతరం అమ్మవారి కరుణా కటాక్షాలు నియోజక వర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.ప్రతి ఆషాడ మాసంలో బోనాల పండగ నిర్వహించడం ఇక్కడి ఆనవాయితీ అని పేర్కన్నారు. అంతక ముందు దుబ్బాక పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో మెదక్ ఎంపీ వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో 10 వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య,11 వ వార్డ్ కౌన్సిలర్ నంద్యాల శ్రీజ శ్రీకాంత్, వార్డ్ ప్రజలు బిఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు, తదితరులు , భక్తులు ఉన్నారు.

వరికోలులో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వరికోలు గ్రామంలో శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబాలకు సర్పంచ్ కొయ్యడ చంద్రకళ పర్శరాములు, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని తిరుపతిగౌడ్‌ల చేతులమీదుగా అందజేశారు. గ్రామంలోని పైడిపల్లి వెంకమ్మకు రూ. 25 లక్షలు, పడాల భూలక్ష్మి రూ.22 లక్షలు, నాలం రమ్యకు రూ. 10 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీష్‌రావు, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ల సహకారంతో త్వరితగతిన చెక్కులు మంజూరవుతున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో సహకరిస్తుందన్నారు. మండల నాయకులు సంది శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ మహ్మద్ రబ్బాని, వార్డు సభ్యులు బోయిని రాజయ్య, మడ్డి శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు డైరెక్టర్‌లు శ్రీరామ బ్రహ్మచారి, పైడిపల్లి కనకయ్య, నాయకులు పైడిపల్లి సంపత్, రజక సంఘం అధ్యక్షుడు కేసరి రాజమౌళి, నాలం చంద్రయ్య, పైడిపల్లి చందు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తు నడుమ ఎల్లయ్య అంత్యక్రియలు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

భూ తగాదాల్లో అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లయ్య (62) హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. శనివారం మృతదేహాన్ని హైదరాబాద్ నుంచి తీసుకొచ్చి దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ ఆధ్వర్యంలో అక్బర్ పేట్ భూంపల్లి ఎస్ ఐ గంగరాజు, దుబ్బాక ఎస్ ఐ మహేందర్, మిరుదొడ్డి ఎస్ఐ శ్రీధర్ గౌడ్, 50 మంది పోలీసుల బందోబస్తు నడుమ ఎల్లయ్య అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఇరువర్గాల మధ్య కక్షలు ఉండటంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాష్ట్ర స్థాయిలో ర్యాంక్‌లో దుబ్బాక విద్యార్థి



నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

దుబ్బాక ప్రభుత్వ జూనియర్ కళాశాల వొకేషనల్ కోర్సు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ గ్రూపు మొదటి సంవత్సర పరీక్షల్లో డి.సుకుమార్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. మార్చి నెలలో జరిగిన వార్షిక పరీక్షల్లో విద్యార్థి సుకుమార్ 500 మార్కులకు గాను 491 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం పొందాడు.జూన్ లో నిర్వహించిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో ఇంప్రూవ్ మెంట్ రాసి, 496 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం పొందాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి. లక్ష్మీనారాయణ, ఈటీ గ్రూపు లెక్చరర్ ఎ. తిరుపతి రెడ్డి అభినందించారు.

మోడీ సభకు తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు



నవ తెలంగాణ - సిద్దిపేట

వరంగల్ లో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడి సభలో పాల్గొనేందుకు శనివారం బీజేపీ శ్రేణులు సిద్దిపేట జిల్లా నుంచి భారీగా తరలి వెళ్లారు. బీజేపీ నాయకులు వెళ్లే వాహన శ్రేణిని జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీకాంత్ రెడ్డి వరంగల్ సభకు వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో మోడీ సభలో పాల్గొనడానికి బిజెపి శ్రేణులు తరలివచ్చారని తెలిపారు. ప్రధాని పాల్గొన్న సభ విజయవంతం చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, అంబటి బాలేష్ గౌడ్, వంగ రామచంద్రారెడ్డి, కోడూరి నరేష్, ఉపేందర్ రావు, పత్రి శ్రీనివాస్ యాదవ్, తొడుకునూరి వెంకటేశం ,గాడి పల్లి అరుణ రెడ్డి పాల్గొన్నారు.


బాల చంద్రం మృతి బాధాకరం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన బాలచంద్రం మృతి బాధాకరమని సమాజం ఆధ్వర్యంలో గత 20సంవత్సరాల నుండి రామ నామమే ఏక లక్ష్యంగా భావించి లక్షల సంఖ్యలో రామ నామాలు లెక్కించినట్లు రామకోటి రామరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ కు చెందిన రాచకొండ బాలచంద్రం శనివారం తుదిశ్వాస విడిచారు. గత మార్చిలో వీరికి మెదక్ ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా రామకోటి ఉగాది పురస్కారాన్ని పొందినట్లు నిర్వాహకులు రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ రామ నామమే తన ప్రాణంగా భావించి గత 20సంవత్సరాల నుండి లక్షల సంఖ్యలో రామ నామాలను లిఖించిన తనకు అందించిన మహా రామ భక్తుడని కొనియాడారు. ఇలాంటి భక్తుణ్ణి కోల్పోవడం సంస్థకు తీరనిలోటు అని అన్నారు. అతను చేసుకున్న రామ భక్తి మర్చిపోలేనిదని కొనియాడారు.

గడి మైసమ్మకు ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

ఘనంగా గడి మైసమ్మకు ఆషాడ మాసం బోనాలు ఉత్సవాలు నిర్వహించారు. శనివారం ఎల్లారెడ్డి పేట గ్రామంలో గడి మైసమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం బోనాలలో బాగంగా గ్రామంలో ఘడి మైసమ్మ అమ్మవారికి అలంకరణ, కుంకుమార్చన, శాకాంబరీ అలకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అమ్మ వారి బోనాలు సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తామని సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

ఐదో రోజు అదే జోరు



నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

మెదక్ ఎంపీ చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం శనివారం 1456 దరఖాస్తులు వచ్చాయని బీఆర్ఎస్ శ్రేణులు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ 18 ఏళ్ళు పై బడిన యువతి యువకులకు ఈ నెల 13 వ తేదీ సాయంత్రం 4గంటల వరకు దుబ్బాక ఎంపీ క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకావాలన్నారు . అందుకు గాను పదో తరగతి మెమో, ఆధార్ లేదా పాన్ కార్డ్ జిరాక్స్ లతో పాటు 2 ఫోటోలు వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్రారంభం నాటి నుండి నేటి వరకు 8274 దరఖాస్తులు అందాయన్నారు. కార్యక్రమంలో రఘోత్తంపల్లి చందు రెడ్డి,ఇస్తారిగల్ల చరణ్ తేజ్, మల్లు గారి ప్రేమ్, దరఖాస్తుదారులు ఉన్నారు.

ఉచిత లైసెన్స్ కోసం గ్రామాల నుంచి యువకులు దరఖాస్తులు



నవతెలంగాణ-తొగుట

ఉచిత లైసెన్స్ కోసం గ్రామాల నుండి యువకులు దరఖాస్తులు చేసుకోవాలని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సూచించారు. శనివారం గుడికందుల గ్రామం నుంచి 125 మంది ఉచిత లైసెన్స్ దరఖాస్తు చేసుకునేందుకు దుబ్బాక ఎంపీ క్యాంపు కార్యాలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల యువకులకు ఉచిత లైసెన్స్ పొందేందుకు ఇది మంచి అవకాశమన్నారు. లైసెన్స్ లేని యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు. బండారు పల్లి గ్రామం నుంచి ఎంపీ ఇస్తున్న ఉచి త లైసెన్సుల గురించి దాదాపు 110 మంది వరకు దుబ్బాక క్యాంపు కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకున్నారు.

బాలరాజు మృతి చాలా బాధాకరం



నవతెలంగాణ-తొగుట

రోడ్డు ప్రమాదంలో కమొల్ల బాల రాజ్ మృతి చెందడం బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన కామల్ల బాలరాజు గురువారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకుని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కంకణాల నర్సింలు, రైతు బంధు గ్రామ అధ్యక్షుడు బండారు స్వామి గౌడ్ లతో కలిసి శుక్రవారం రాత్రి బాలరాజు పార్థీవ దేహాన్ని దర్శించి, నివాళి అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లో బాలరాజు పార్థీవ దేహానికి పోస్టు మార్టం నిర్వహించి ఉదయం నుంచి రాత్రి వరకు కుటుంబీకులకు భరోసా కల్పించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్యంతో పాటు, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ గజ్జల సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, జెడ్పిటిసి లక్ష్మీ లింగములు పరామర్శించారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బాదిత కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బాధితుల కుటుంబానికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు సర్పంచ్ కిష్టయ్య , ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు చిరంజీవి ,లింగం ,హైమద్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

రక్త దానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం

నవ తెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానం అన్ని దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పది. ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం చేయడంవల్ల కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చు.ఈ మాటలకు ఆదర్శంగా నిలిచారు బీఆర్ఎస్ యువ నాయకులు సందీప్ రెడ్డి. శనివారం లక్ష్మక్క పల్లి ఆర్వీఎం ఆస్పత్రిలో ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి సందీప్ రెడ్డి రక్తం దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. సిద్దిపేట మండలం పెద్ద లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకి శస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలన ఎలాంటి అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి మేము



ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖంలో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు.

విశ్వబ్రాహ్మణ పోచమ్మ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీ విశ్వబ్రాహ్మణ పోచమ్మ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక బాల ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మట్రోజు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆషాడ మాసంలో పోచమ్మ తల్లికి బోనాల పండుగ నిర్వహిస్తామని తెలిపారు. అమ్మవారికి బోనం సమర్పించడానికి ఒకరోజు ముందుగా భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ బహుజన సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు, సంఘం ప్రధాన కార్యదర్శి పోలోజు మహేంద్ర చారి, కోశాధికారి కొత్తపల్లి వెంకటేశం చారి, ఉపాధ్యక్షులు పానుగంటి స్వామి చారి,సలహాదారులు వడ్ల యాదగిరి చారి, మల్యాల కిష్టయ్య చారి, అనంతోజు కేదారి చారి,మాగాని యాదగిరి చారి, కాసోజు బ్రహ్మాచారి,కార్యవర్గ సభ్యులు ధర్మోజీ నాగచారి,బండోజు నరేష్ చారి,చేపూరి యాదగిరి చారి, పుల్లూరి రమేష్ చారి, సాయన్న గారి కిషన్ చారి, రత్నయ్య చారి, సాయన్న గారి నాగులు చారి, కస్తూరి పల్లి రమేష్ చారి, కండక్టర్ శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.





భాను పప్రకాశ్‌ను కలిసిన మండల నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీజేవైఎం అధ్యక్షులు భాను ప్రకాష్‌ను జగదేవపూర్ మండల బీజేవైఎం నాయకులు కలిశారు. ఈ తరుణంలో గజ్వేల్ లో జరుగుతున్న సమాచారం గురించి తెలుసుకొని హైందవ సోదరులు అరెస్టు చేయడం అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. వచ్చే రెండు రోజులలో గజ్వేల్ గడ్డమీద భారీ ర్యాలీ ధర్నా నిర్వహిస్తామని బీజేవైఎం నాయకులకు సమాచారం ఇచ్చారు. ప్రభుత్వం బేషరతుగా అరెస్టు చేసిన హిందువులను విడిచిపెట్టాలని కేసులు ఎత్తివేయాలని తెలిపారు. లేనియెడల సమరం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగదేవపూర్ బీజేవైఎం అధ్యక్షులు గుర్రం శ్రీధర్ ఉపాధ్యక్షులు పనకంటి కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు భీమరి గణేష్, తిగుళ్ల యాదగిరి, సిద్దిపేట కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు లంబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి



నవ తెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ సిద్ధిపేట జిల్లాధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ అందజేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని పెద్ద గుండవెళ్లి గ్రామ శాఖ బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లుగారి ప్రేమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ యువతి, యువకులకు రోడ్డు ప్రమాధాల బారిన పడితే అసరాగా నిలిచేందుకు వారికి ఒక భరోసాను కల్పించడానికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు హెల్మెట్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరినీ సురక్షితంగా కాపాడేందుకు మెదక్ ఎంపీ విన్నూతమైన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ అవకాశాన్ని దుబ్బాక మండల వ్యాప్తంగా ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు పొందాలని సూచించారు. ఈ నెల 13 వ తేదీ సాయంత్రం 4:00 గంటల వరకు దుబ్బాక ఎంపీ క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు అర్జులు చేసుకోవాలన్నారు.

మృతుల కుటుంబాలకు ఆరేపల్లి పరామర్శ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్, గుగ్గీల్ల గ్రామాలకు చెందిన మేడీ చంద్రవ్వ, బొల్లం నరేశ్ గౌడ్ ఇటీవల మృతి చెందగా శనివారం మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ అన్నాడి సత్యనారాయణ రెడ్డి,ఎంపీటీసీ కొమిరే మల్లేశం, మాజీ సర్పంచ్ మాశం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్, తడకపల్లి రవీందర్, గ్రామస్తులు అయన వెంట ఉన్నారు.

బాధితునికి ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం కొనయిపల్లి గ్రామానికి చెందిన మల్లమారి రాజయ్య (52) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ వైద్యులకు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2.50 లక్షల రూపాయల ఎల్ఓసీ అందించారు. బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్ర మంత్రి హరీష్ రావుకు సీఎం కేసీఆర్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

సిఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిదిలోని పాములపర్తి గ్రామానికి చెందిన ఊళ్లే కుమార్‌కు సిఎం సహాయనిధి రూ. 40 వేల చెక్కును మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్ రావు సిఎం సహాయ నిధి చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కర్రోళ్ల నర్సింలు, ఊళ్లే యాదగిరి ,శ్రీగిరిపల్లి మల్లయ్యలు ఉన్నారు.

